దిన పత్రిక తొలి సమయం
మంగళవారం । 28 । జూలై । 2026

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**తొలిసమయం మహబూబాబాద్ జూలై 27.**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వస్తువుల ఎగుమతులు దిగుమతులు రవాణా చేస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య,టి యు సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి లు అన్నారు. హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు మహబూబాబాద్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ కు ఒక వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎనిమిది కోట్ల మంది రాష్ట్రంలో 60 లక్షల మంది వస్తువుల రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారికి సమగ్ర వేతన చట్టం సంక్షేమ బోర్డు లేక ప్రమాదాలు జరిగిన ప్రాణాలు పోయిన ఆదుకునే వారు ఎవరూ లేరని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు పూనం రవికుమార్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వసంతరావు వెంకన్న రవి హరీష్ తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు...

# పాలకుర్తికి నిధుల వరద.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి సహకారంతో తొర్రూరు మండలం పలు గ్రామాలలో శంకుస్థాపనలు



**తొలి సమయం తొర్రూరు జులై 27**

తొర్రూరు మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లకు ఈరోజు 15 గ్రామాలలో శంకుస్థాపన చేశారు మరియు మడిపల్లి నుండి కంటయపాలెం గుర్తురు గ్రామానికి నిర్మిస్తున్న వంతెన పనులు ఎమ్మెల్యే పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని మరియు రైతులకు విద్యార్థుల అత్యవసర సేవలకు రవాణా మెరుగుపడుతుందని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు . పలు తండాలలో గ్రామాలలో సిసి రోడ్ల కు శంకుస్థాపన చేశారు త్వరలోనే బిల్లులు వస్తాయి త్వరితగతిన వర్కులు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు ఇట్టి కార్యక్రమంలో తొర్రూరు మండల నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతులు వర్షాభావ పరిస్థితులలో ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి




**- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**తొలి సమయం మహబూబాబాద్ జూలై 27**

పట్టణంలోని రైతు వేదిక కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వము వ్యవసాయ శాఖ నిర్వహించిన మూడు రోజుల విత్తనమేలా కార్యక్రమాన్ని గౌరవనీయులు జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీమతి స్నేహ శబరీష్ మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వర్షాభావ పరిస్థితులలో ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన ఆరుతడి పంటల విత్తనాల స్టాల్ లను పరిశీలించి, పంటల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ గారు మాట్లాడుతూ రైతులు ఎక్కువ మోతాదులో యూరియా మరియు రసాయన ఎరువులు వాడటం వలన భూమి కాలుష్యం మరియు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని రైతులు విధిగా సేంద్రియ వ్యవసాయ విధానాన్ని పాటించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ విజయచంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆరుతడి పంటలన విత్తనాలు పెసర మినుములు కందులు జొన్నలు కూరగాయత్తరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యానవనాధికారి జునుగు మరియన్న రైతులు ఆయిల్ ఫాం పంటని సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం చివరిలో వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన ఆరుతడి పంటల లోగో ప్రాజెక్టు వైవిధ్యం ను జిల్లా కలెక్టర్ గారు మరియు మహబూబాబాద్ ఎంఎల్ఏ . ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ అజ్మీర్ శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, వ్యవసాయ అధికారి నా రెడ్డి తిరుపతిరెడ్డి , జంగిలిగొండ సర్పంచ్ గుండెల రేణుక, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు

# కంటాయపాలెంమడిపెల్లి, కంటాయపాలెంగుర్తూరు బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**తొలి సమయం-తొర్రూరు,జూలై 27**

తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో కొనసాగుతున్న కీలక వంతెన నిర్మాణ పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశశ్విని రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా రూ.3.30 కోట్ల వ్యయంతో కంటాయపాలెం నుండి మడిపెల్లి గ్రామానికి నిర్మిస్తున్న వంతెన, అలాగే రూ.3.50 కోట్ల వ్యయంతో కంటాయపాలెం నుండి గుర్తూరు గ్రామానికి నిర్మిస్తున్న వంతెన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, అత్యవసర సేవల రవాణాకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు



కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో వెలగని వీధి దీపాలు

## ప్రమాదాలకు నిలయంగా మారుతున్న పట్టించుకోరా అంటూ అజ్గర్ హుస్సేన్ (కన్ను) ఆగ్రహం



**తొలిసమయం, కొత్తగూడెం, జులై 27 :**

జిల్లా కేంద్రం కొత్తగూడెంలో వీధి దీపాల సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. చుంచుపల్లి మండలంలోని పంచాయతీలైన, చుంచుపల్లి తండా, విద్యానగర్, బాబు క్యాంపు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని లక్ష్మీదేవిపల్లి, సంజయ్ నగర్, ప్రశాంత్ నగర్, ప్రధాన రహదారులతో పాటు పలు కాలనీలు, శివారు ప్రాంతాల్లో నెలల తరబడి వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు చీకట్లోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొందని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) యువ నాయకులు అజ్గర్ హుస్సేన్ (కన్ను) ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం చీకటి పడితే చాలు అనేక ప్రాంతాలు అంధకారంలో మునిగిపోతున్నాయని, దీంతో మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు



గుంతలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆవేదన తెలిపారు.

**పెరుగుతున్న దొంగతనాల భయం**

వీధి దీపాలు వెలగకపోవడంతో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని, వీధి దీపాల సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆరోపించారు. ఒకటి, రెండు ప్రాంతాల్లో మరమ్మతులు చేసినా మిగతా ప్రాంతాలను అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజల నుంచి ఆస్తి పన్ను, నీటి పన్ను, ఇతర పన్నులను క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నప్పటికీ, కనీస మౌలిక సదుపాయమైన వీధి దీపాలను సక్రమంగా నిర్వహించడంలో అధికారులు విఫలమవుతున్నారని, పనిచేయని వీధి దీపాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట కొత్త ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విద్యుత్ సమస్యలపై ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించే వ్యవస్థను అమలు చేయాలని, జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే... గ్రామాలు, శివారు ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందోనని, ప్రజల భద్రత దృష్ట్యా వీధి దీపాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పెబ్బేరు బిడ్డ విజయం: యువ క్రీడాకారుడికి అభినందనలు



**తొలి సమయం పెబ్బేరు జూలై 27**

ఇటీవల వెలువడినస్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ ఫలితాల్లో హాకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్కి మోడల్ స్కూల్ పెబ్బేర్ విద్యార్థిని అయానుద్దీన్ ఎంపికయ్యాడు.అయానుద్దీన్ మోడల్ స్కూల్ పెబ్బేర్ లో 9వతరగతిచదువుతున్నాడు.ఆయాన్ స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపికైనందున ఈరోజు పాఠశాల ప్రార్థన సమయంలో ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్, ఉపాధ్యాయ బృందం మరియు పిడి కమలాకర్‌లు అభినందించి సన్మానించడం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయాన్ ను ఆదర్శంగా తీసుకుని మిగతా విద్యార్థులు కూడా క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.